మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :22 ఎడిటర్: గొడిశాల సోమయ్య మంగళవారం 18-06-2024 పేజీలు :4 వెల : 2రూ



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 93474 45050





**నమస్తే హైదరాబాద్ :** సంచలన నిర్ణయాలతో పాలనలో తన మార్క్ చూపిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.. ఇచ్చిన హామీల అమలులోనూ అదే మార్క్ చూపిస్తున్నారు. ఇప్పటివరకు ఇచ్చిన హామీలను అమలు చేసే విషయంలోనూ.. ప్రత్యేకత కనబరచిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఓ పథకం విషయంలో ప్రజలకు బిగ్ ట్విస్ట్ ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాల్లో ఇందిరమ్మ ఇండ్లు అనేది చాలా ముఖ్యమైనది. పేదలకు సొంతింటి కల నెరవేర్చాలనే ఉద్దేశంతో ఈ పథకానికి శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలోనే.. రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇండ్ల ఇచ్చి పేదప్రజల బతుకుల్లో వెలుగులు నింపుతామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ క్రమంలోనే మార్చి 11వ తేదీన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించి మొదటి విడతగా.. ఇంటి స్థలం ఉన్న పేద కుటుంబాలకు ఇల్లు నిర్మాణం నిమిత్తం 5 లక్షల రూపాయలు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. పథకం ఆరంభంలోనే ఇంటి నమూనా కూడా చూపించిన సీఎం రేవంత్ రెడ్డి.. ఇందిరమ్మ ఇళ్లకు అర్హత ఏంటీ.. ఎవరెవరికి మంజూరు చేస్తారన్న గైడ్‌లైన్స్ కూడా రిలీజ్ చేశారు. అయితే.. ప్రభుత్వం మంజూరు చేసే ఇందిరమ్మ ఇల్లు మహిళల పేరు మీద మాత్రమే వస్తుంది. తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబాలే ఈ పథకానికి అర్హులని ప్రభుత్వం పేర్కొంది. తొలి దశలో భాగంగా సొంత స్థలం ఉండి.. అందులో ఇల్లు లేనివారికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందనుంది. లబ్ధిదారులు స్థానికంగా నివాసం ఉండాలి. అద్దెకు ఉన్నవారు కూడా ఈ పథకానికి అర్హులేనని ప్రభుత్వం ప్రకటించింది. ఈ పథకానికి సంబంధించి మొత్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల కోసం 22,500 కోట్లు మంజూరు చేస్తామని, ప్రతి నియోజక వర్గానికి 3500 ఇండ్ల ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. వీటికి మరికొన్ని ఇండ్లు జోడించి లబ్ధిదారుల సంఖ్యను పెంచేలా కార్యాచరణ రూపొందిస్తున్నారని సమాచారం. దీంతో.. ప్రభుత్వం అందించే ఇందిరమ్మ ఇళ్ల కోసం ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వాళ్లంతా ఎన్నో ఆశలతో ఎదురు చూస్తున్నారు.

## కాంగ్రెస్ - బీఆర్ఎస్ మధ్య మరో పొలిటికల్ ఫైట్..



**నమస్తే హైదరాబాద్ :** అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మరో పొలిటికల్ ఫైట్‌కు తెలంగాణ శాసన మండలి వేదికకానుందా? చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు బీఆర్ఎస్ అధిష్టానం రెడీ అవుతోందా? అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో పోల్చితే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగలడంతో మండలిలో గుత్తాపై అవిశ్వాస తీర్మానం వైపు బీఆర్ఎస్ మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. అధికార కాంగ్రెస్‌తో సన్నిహితంగా ఉంటున్న శాసన మండలి చైర్మన్ గుత్తాకు వ్యతిరేకంగా అవిశ్వాసం నెగ్గితే రాజకీయంగా పైచేయి చాటుకోవచ్చని బీఆర్ఎస్ అధిష్టానం ఉవ్విళ్లూరుతున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో శాసన మండలిలో తమ బలాన్ని పెంచుకునేందుకు కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్ కు సన్నద్ధమవుతోందన్న టాక్ వినిపిస్తోంది. మొత్తానికి మండలి ఛైర్మన్ గుతాపై బీఆర్ఎస్ పెట్టనున్న అవిశ్వాస తీర్మానం, దీన్ని ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ అనుసరించనున్న వ్యూహాలు.. తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అవిశ్వాస తీర్మానాలతో అన్నింటిని కైవసం చేసుకుంటోంది. అసెంబ్లీ ఎన్నికలు విజయ దుందిభీ మోగించిన కాంగ్రెస్.. పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం ఆశించిన పెర్ఫామెన్స్ ప్రదర్శించ లేకపోయింది. మరోవైపు బీఆర్ఎస్ కు ఒక్క సీటు కూడా రాకుండా కాంగ్రెస్ ఖంగు తినిపించింది. శాసనసభలో బలం లేకపోయినా.. పెద్దల సభ శాసనమండలిలో ఆధిపత్యాన్ని ప్రదర్శించాలని బిఆర్ఎస్ భావిస్తోంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కాంగ్రెస్, బిజెపిల వైపు గోడ దూకేందుకు సిద్ధమవుతున్నారనే ప్రచారం కూడా జోరుగా సాగుతోంది. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కాంగ్రెస్‌తో సన్నిహితంగా ఉండడం, పార్లమెంట్ ఎన్నికల టైంలో సుఖేందర్ రెడ్డి కొడుకు అమిత్ రెడ్డి కాంగ్రెస్ చేరడాన్ని బీఆర్ఎస్ జీర్ణించుకోలేకపోతోంది.

## జాబ్ క్యాలెండర్‌పై మంత్రి కీలక ప్రకటన




**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణలోని నిరుద్యోగులకు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు శుభవార్త వినిపించారు. రాష్ట్రంలో జాబ్ క్యాలెండర్ విడుదలపై మంత్రి కీలక ప్రకటన చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో నిరుద్యోగులకు హామీ ఇచ్చినట్లుగానే.. త్వరలోనే జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని శ్రీధర్ బాబు ప్రకటించారు. 12 ఏళ్ల తర్వాత మళ్లీ గ్రూప్-1 పరీక్షను కాంగ్రెస్ ప్రభుత్వమే నిర్వహించిందని చెప్పుకొచ్చారు. అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోనే ఎలక్షన్ కోడ్ వచ్చి మొన్ననే ముగిసిందని.. కోడ్ ముగియడంతో ఇచ్చిన హామీల అమలు ప్రక్రియ మొదలు పెట్టామని స్పష్టం చేశారు.

## హత్యాచార నిందితులను విడిచిపెట్టం..



**వనమస్తే హైదరాబాద్ :** ౦రిపెడ రూరల్, జూన్ 17: హైదరాబాద్ మియాపూర్‌లోని ఏటిగడ్డతండాలో ఇటీవల హత్యాచారానికి గురైన గిరిజన బాలిక (12) కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క హామీనిచ్చారు. నిందితులు ఎవ్వరినీ వదిలిపెట్టబోమని.. కఠినంగా శిక్షిస్తామని తెలిపారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని బాలిక సొంతూరు లక్ష్మాతండాకు వెళ్లిన సీతక్క.. బాలిక తల్లిదండ్రులను పరామర్శించి ఓదార్చారు. వారికి నిత్యావసర సరుకులు, రూ.75 వేల నగదును సాయంగా అందించారు. హైదరాబాద్ కలెక్టర్‌కు ఫోన్ చేసి బాలిక మృతిపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ.. మహబూబాబాద్ జిల్లా ప్రాంతంలో గిరిజన బాలికలపై అత్యాచారాలు ఎక్కువ జరుగుతున్నాయని, పదేళ్లుగా హైదరాబాద్, ఇతర ముఖ్య పట్టణాలు, నగరాలు, జిల్లా కేంద్రాలతో పాటు, మండల కేంద్రాల్లో యువత గంజాయి, డ్రగ్స్ లాంటి వ్యసనాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషసంస్కృతిపై ఉక్కుపాదం మోపేందుకు సీఎం రేవంత్‌రెడ్డి చర్యలు చేపడుతున్నారన్నారు. సీతక్క వెంట ఎంపీ పోరిక బలరాంనాయక్, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ ఉన్నారు.

## తెలంగాణలో భారీగా ఐపీఎస్ అధికారుల బదిలీలు..




**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణలో పెద్ద ఎత్తున ఐపీఎస్ అధికారులు బదిలీ అయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 28 మంది ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ సీఎం రేవంత్ సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో అధికారుల బదిలీలు కొనసాగుతున్నాయి. రెండు రోజుల క్రితం 20 మంది %ఐూూ%లను బదిలీ చేసిన తెలంగాణ ప్రభుత్వం.. తాజాగా 28 మంది %ఐూూ% అధికారులను ట్రాన్స్‌ఫర్ చేసింది. ఎన్నికలు పూర్తికావడంతో త్వరలోనే మరికొంతమంది అధికారులను బదిలీ చేసే అవకాశం ఉంది. మొత్తం బదిలీ అయిన వారిలో కొందరిని డీజీపీ ఆఫీసులో రిపోర్టు చేయాలని ఆదేశించింది. ఈ ఆదేశాలు తక్షణం అమల్లోకి రానున్నట్లు తెలిపింది. దీనికి సంబంధించి ప్రెస్ నోట్ రిలీజ్ చేశారు. బదిలీ అయిన జాబితాలో చాలా మంది సీనియర్ నేతలతోపాటు కొత్తగా బాధ్యతలు తీసుకున్న వారు కూడా ఉన్నారు. కేవలం ఒక డిపార్ట్ మెంట్ కు మాత్రమే పరిమితం చేయకుండా ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్, సైబర్ సెక్యూరిటీస్, యాంటీ నార్కోటిక్ బ్యూరో ఇలా అనేక శాఖల్లో పనిచేస్తున్న ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

**రాష్ట్రంలో బదిలీ అయిన ఐపీఎస్‌లు..**

జగిత్యాల ఎస్పీగా అశోక్‌కుమార్
సూర్యాపేట ఎస్పీగా సన్‌ప్రీత్‌సింగ్
హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీగా రాహుల్ హెగ్డే
జోగులాంబ గద్వాల ఎస్పీగా టి. శ్రీనివాసరావు
మహబూబ్‌నగర్ ఎస్పీగా జానకి ధరావత్
ఆసిఫాబాద్ ఎస్పీగా డీవీ శ్రీనివాసరావు
బాలానగర్ డీసీపీగా కె.సురేశ్ కుమార్
సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్పీగా హర్షవర్ధన్
సీఐడీ ఎస్పీగా విశ్వజిత్
శంషాబాద్ డీసీపీగా బి. రాజేష్
వికారాబాద్ ఎస్పీగా కె.నారాయణరెడ్డి
ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా రుత్‌రాజ్
నల్గొండ ఎస్పీగా శరత్ చంద్రపవార్
మేడ్చల్ జోన్ డీసీపీగా ఎన్.కోటిరెడ్డి
ఆదిలాబాద్ పీటీసీ ఎస్పీగా నితికా పంత్
సికింద్రాబాద్ రైల్వే ఎస్పీగా చందనా దీప్తి
వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీగా షేక్ సలీమా
హైదరాబాద్ నార్త్ జోన్ డీసీపీగా సాధన రష్మి పెరుమాళ్
హైదరాబాద్ యాంటీ నార్కోటిక్ బ్యూరో ఎస్పీగా సాయి చైతన్య
జనగామ వెస్ట్ జోన్ డీసీపీగా బి.మహేంద్ర నాయక్
మంచిర్యాల డీసీపీగా ఎ. భాస్కర్
డిచ్‌పల్లి ఏడో బెటాలియన్ కమాండెంట్‌గా రోహిణి ప్రియదర్శిని

# త్యాగానికి ప్రతీక బక్రీద్ పర్వదినం



నమస్తే హైదరాబాద్ (పాలకుర్తి ప్రతినిధి):ముస్లింల పర్వదినం బక్రీద్ సందర్భంగా పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో మైనార్టీ మండల నాయకులు మహమ్మద్ యాకూబ్ తేనేటి విందు ఇచ్చిన కార్యక్రమంలో పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ పాలకుర్తి మండల పార్టీ అధ్యక్షులు గిరాగాని కుమారస్వామి మాట్లాడుతూ..త్యాగానికి ప్రతికగా జరుపుకునే బక్రీద్ పండుగ ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రవక్తల అంచరంచలమైన భక్తి త్యాగనిరతికి బక్రీద్ పండుగ అద్దం పట్టిందని అన్నారు జీవితంలో ఎదురయే సమస్యలకు భయపడకుండా దేవుడు పై విశ్వాసంతో సన్మానకంతో సాగించాలని బక్రీద్ పండుగ మనవాళ్ళకి గొప్ప సందేశాన్నిఇస్తుందన్నారు. తమ ఉన్నదాంట్లో నుంచే ఇతరులకు పంచి పెట్టడాన్ని మించిన మరొకటి లేదని స్ఫూర్తిని చాటి చెప్తుంది బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గిరాగానీ కుమార్ స్వామి ,ఎమ్మెల్యే పి ఎ విజయేందర్ రెడ్డి, కొడకండ్ల మండల పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్ ,పాలకుర్తి మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్ ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదేపాక భాస్కర్ మాదిగ, పాలకుర్తి పట్టణ అధ్యక్షులు కమ్మగాని నాగయ్య గౌడ్, మాజీ వార్డ్ మెంబర్ కమ్మగాని రమేష్ ,పాలకుర్తి పట్టణ కార్యదర్శి పన్నీర్ వెంకన్న, కమ్మగాని శోభన్ బాబు, సలెంద్ర సందీప్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి అధికారులను వెంటనే అరెస్ట్ చేసి డబ్బులు రికవరీ చేయాలి



నమస్తే హైద్రాబాద్ తిరుమలగిరి తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామంలో గొర్ల మేకల సంఘం మండల సమావేశం జరిగినది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జి ఎం పి ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య పాల్గొని మాట్లాడుతూ గొర్ల స్కీం లో జరిగిన అవినీతి అధికారులను తక్షణమే అరెస్టు చేసి వారి నుండి డబ్బులు రికవరీ చేయాలని కోరారు ,సుమారు 100 కోట్ల రూపాయలు గొల్ల కురుమల పేరుతో స్వాహా చేశారు అధికారులు ఏ స్థాయి అధికారి నైనా ప్రజాప్రతినిధునైన తక్షణమే అరెస్టు చేసి అట్టి డబ్బులు రికవరీ చేసి గొల్ల కురుమలకు న్యాయం చేయవలసిందిగా డిమాండ్ చేశారు,రెండో విడత డీడీలు తీసి నేటికీ సంవత్సరం అవుతుంది వారి డబ్బులు వారికి వాపసిస్తే డీడీలు తీసిన వారు అత్యధిక ప్రజలు నిరుపేదలే అందుకని డీడీలు తీసిన ప్రతి ఒక్క గొల్ల కురుమకు 5 లక్షల రూపాయలు వరకు అకౌంట్లో జమ చేయాలనీ , లేనిపక్షంలో ఆందోళన చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో కడారి లింగయ్య చిరబోయిన సొమ్ములు ధూపటి రాములు తదితరులు పాల్గొన్నారు

# డయాలసిస్ పేషెంట్ కు ఆర్థికంగా అండగా నిలిచిన సన్ రైజ్ చారిటబుల్ ట్రస్ట్




ఘట్కేసర్ జూన్ 16(నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, ఘట్ కేసర్ మున్సిపాలిటీ ఎన్ ఎఫ్ సి నగర్ లోని సన్ రైజ్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో దయాలసిస్ బాధితుడికి రూ. 15 వేల విలువ గల చెక్కును అందజేశారు. వరంగల్ జిల్లా, పాలకుర్తి మండలం, ముత్తారం గ్రామానికి చెందిన గ్యార సోమయ్యకు రెండు కిడ్నీలు పాడై ఉప్పల్ లోని టీ. ఎక్స్. హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. 2 కిడ్నీలు పాడై జీవితకాలం దయాలసిస్ చేసుకోవాల్సి ఉందని, అతని తక్షణ అవసరాల నిమిత్తం తమ సంస్థ ద్వారా రూ. 15 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు తెలిపారు. సామాజిక సేవ లక్ష్యంగా ఆపదలో ఉన్న నిరుపేదలను తమ సంస్థ నిరంతరం ఆదుకుంటుందని సన్ రైజ్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు వై సుందర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు జంపాల రమేష్, సోమయ్య, ఐలయ్య, వీరారెడ్డి, దేవేందర్, లింగస్వామి, బంగారు బాబు, మల్లికార్జున రావు, వి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# త్యాగం,సహనానికి ప్రతీక బక్రీద్

**:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



నమస్తే హైదరాబాద్ (పాలకుర్తి ప్రతినిధి):త్యాగం,సహనానికి ప్రతీకగా జరుపుకొనే బక్రీద్ (ఈద్–అల్–అదా) పండుగ సందర్భంగా జిల్లాలోని ముస్లిం సోదర సోదరీమణులకు జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు. సాటి వారిపై దయ, కరుణ చూపాలని, ఈ పండుగ విశ్వాసం, భక్తితో జీవించాలనే గొప్ప సందేశాన్నిస్తుందని, తమకు ఉన్నదంట్లోనే ఇతరులకు పంచి పెట్టే దాతృత్వపు స్ఫూర్తిని మాన: వాళికి చాటి చెప్తుందని కలెక్టర్ తెలిపారు.

# కరెంట్ షాక్ తో బర్రె మృతి

**-జీవనోపాధి కోల్పోయిన రైతు**

**-ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి**



నమస్తే హైదరాబాద్ (పాలకుర్తి ప్రతినిధి): పాలకుర్తి మండలం తొర్రూరు గ్రామంలో సోమ నరసయ్య బర్రె సుమారు 80 వేల రూపాయలు విలువ గలది కరెంటు షాక్ కు గురై మరణించడం జరిగింది. చేతులారా పెంచుకున్న బర్రె చనిపోవడంతో ఆ దంపతులు కన్నీరు మున్నీరుగా విలపించడం జరిగింది. వారి జీవన ఉ పాధి ఆ బర్రె అని, ఆ బర్రె పాలు అమ్ముకుంటేనే జీవనం గడుస్తుందని దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి ఆదుకోవాలని దంపతులు వేడుకుంటున్నారు.

# ఘనంగా బక్రీద్ పండుగ.

**ఈద్ గా వద్ద ముస్లిం సోదరుల ప్రార్థనలు**



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జూన్ 17: భక్తి విశ్వాసాలు త్యాగానికి ప్రత్యేకంగా జరుపుకునే బక్రీద్ పండగ ను సోమవారం ముస్లిం సోదరులు ఈద్ గా వద్ద ప్రార్థనలు చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ప్రజలు ఈద్గా వద్దకు ముస్లిం సోదరులు వచ్చి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మత గురువు మౌలానా అబ్దుల్ ఆహాద్ బక్రీదు ప్రాముఖ్యతను వివరించారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకోవడం జరిగింది. ఒకరికొకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గుండ గాని రాములు గౌడ్ ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సదర్ ఉస్మాన్, అన్వర్, దస్తగీర్, నజీర్ , అలీ సాబ్, రఫిక్ ,భాష, అమీర్, ఎలక్ట్రికల్ యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య కళ్యాణ వేదికలో భగవద్గీత చిత్రకళ – ప్రజాపీఠం







ఘట్కేసర్ జూన్ 17 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ లోని ఆర్యవైశ్య కళ్యాణ వేదికలో ఆర్యవైశ్య సంఘం మరియు శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం వారి సౌజన్యంతో శ్రీ మెరుగు రాజేంద్రప్రసాద్ గారి భగవద్గీత చిత్రకళ ప్రజాపీఠం నిర్వహించబడింది. ప్రారంభోత్సవ జ్యోతిని శ్రీ బచ్చు మారయ్య గుప్త వెలిగించారు.ప్రజా పీఠం మనదైన సాంప్రదాయ కలలను కల్పవృక్షాలుగా కళను తల్లి బిడ్డల వలె 18 గీతా చిత్రాల ఆధారంగా భగవద్గీతను వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల శాఖ పస్పాది చంద్రశేఖర్ అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీధర్ ప్రధాన కార్యదర్శి పూల విశ్వనాథం కోశాధికారి పట్టణ శాఖ రవ్వ శరత్ బాబు అధ్యక్షులు గార్ల వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి అయితే రాములు కోశాధికారి, మహిళ విభాగము, మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కన్నుల పండుగగా శ్రీదేవి..భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి కళ్యాణం

- పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్
- గోవింద నామస్మరణతో మార్మోగిన దేవుని గుట్ట తండా



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జూన్ 17 : గోవింద నామస్మరణతో దేవుని గుట్ట తండా మార్మోగింది. మండల పరిధిలోని దేవుని గుట్ట తండా గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి మహా క్షేత్రంలో కొలువై ఉన్న శ్రీ శ్రీదేవి..భూదేవి సతీ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి విశేష కళ్యాణం సోమవారం కన్నుల పండువగా జరిగింది. మహాక్షేత్రం షష్టమ వార్షికోత్సవాల్లో భాగంగా ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం కూడా దేవదేవుని విశేష కల్యాణాన్ని గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు నిర్వహించిన కళ్యాణోత్సవంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు ఈ మేరకు వెంపటి గ్రామానికి చెందిన ఆర్యవైశ్యులు పీటల మీద కూర్చొని శ్రీనివాసుని కల్యాణాన్ని జరిపించారు. వేద పండితులు మంత్రోచ్ఛారణతో పాటు కళ్యాణం విశిష్టతను, దాని వల్ల కలిగే మంచిని అర్థాలతో సహా వివరించారు. శ్రీ వేంకటేశ్వరుని కళ్యాణం నిర్వహణకు మహాక్షేత్రాన్ని రకరకాల పుష్పాలతో అలంకరించారు. శ్రీ వేంకటేశ్వరుని కళ్యాణానికి ముందు దేవతామూర్తులకు వేదపండితులు చక్రస్నానం జరిపించారు. ఉదయం నిత్య అర్చన, తోమాల సేవ అనంతరం ఉత్సవ మూర్తులను స్నపన మండపం వద్దకు తోడ్కొని వచ్చి పాలు, పెరుగు, తేనే, సుగంధ ద్రవ్యాలతో, అభిషేకం, చూర్ణ, గంధోత్సవం నిర్వహించి ఆ తర్వాత ఆలయ ప్రాంగణంలో ఉన్న కోనేటిలో చక్రస్నానం జరిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ... నాకు అఖండ విజయాన్ని అందించిన ఈ నియోజకవర్గ ప్రజలను, దేవుని గుట్ట తండా ప్రజానీకాన్ని ఆ దేవుడు చల్లగా చూడాలని ప్రార్థించినట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామం నుండి ఈ గుట్ట పైకి భక్తుల రవాణా సౌకర్యార్థం రోడ్డును, విద్యుత్ సౌకర్యాన్ని మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని కోనేరును పరిశీలించిన ఎమ్మెల్యే ఇక్కడి విశిష్టతను ఎండోమెంట్ అధికారులకు వివరించి తగిన సౌకర్యాలు కల్పించడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ వేడుకల్లో గ్రామ అధ్యక్షులు గుగులోతు కాలు, గుగులోతు భాస్కర్, జిల్లా నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, దాయం ఝాన్సీ రాజిరెడ్డి,సుంకరి జనార్ధన్, మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, ఎస్సీ సెల్ అధ్యక్షులు తప్పట్ల శంకర్, యనగందుల మల్లేష్, భాషబోయిన వెంకన్న వివిధ గ్రామాల నాయకులు, దేవుని గుట్ట తండా గ్రామస్తులు, మండల నాయకులు, ఆలయ అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ లో జరిగే 30 ఏళ్ల మాదిగల ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయండి

- కందుకూరి సోమన్న మాదిగలి
- మహాజన సోషలిస్టు పార్టీ ఎం ఎస్ పి

(ఉమ్మడి నల్గొండ జిల్లా కోఆర్డినేటర్



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జూన్ 17:ఈరోజు తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కందుకూరి సోమన్న మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ ఎమ్మెస్ పి ఉమ్మడి నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ మాట్లాడుతూరాజ్యాంగబద్ధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లు ఎస్సీ లోని అన్ని ఉపకులాలకు జనాభా నిష్పత్తి ప్రకారంగా పంపిణీ జరగాలని అస్తిత్వ ఆత్మగౌరవ పోరాటాలకు పురుడుబోసిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆవిర్భవించి జులై 7 నాటికి గౌరవ శ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఏర్పడి నేటికీ 30 సంవత్సరాలు కావస్తుందని తెలిపారు. ఎమ్మార్పీ ఉద్యమం ఆవిర్భవించిన నాటి నుండి కేవలం మాదిగల కోసమే కాకుండా సమాజంలో అన్ని వర్గాల ప్రజా సమస్యల మీద వృద్ధులు వికలాంగులు వితంతులు పెన్షన్ల పెంపు కోసం మరియు గుండె జబ్బు చిన్నారుల ఉచిత వైద్యం కోసం చేసినపోరాట మే ఆరోగ్యశ్రీ కార్డు రూపకల్పనకు దారిదీసిందని తెలిపారు . ఎమ్మార్పీఎస్ చేసిన పోరాటమే సమాజంలో అన్ని వర్గాలకు మేలు కలిగిందని తెలిపారు తమ లక్ష్యసాధనైనా ఎస్సీ వర్గీకరణకు అతి త్వరలోనే నూతనంగా కేంద్రంలో అధికారంలోకి వచ్చిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్డీఏ ప్రభుత్వంలో ఎస్సీ వర్గీకరణ సాధిస్తామని తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. జులై 7 నాటికి ఎమ్మార్పీ శ్రేణులు గ్రామ మండల పూర్తిస్థాయి కమిటీలను పూర్తిచేసుకునినల్ల షర్టు బ్లాక్ పాయింట్తో డ్రెస్ కోడ్ తో జూలై 7న వరంగల్లో జరిగే మాదిగల ఆత్మగౌరవ కవాతుకు లక్షలాదిగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జిల్లావ్యాప్తంగా మాదిగ పల్లెలు రాజకీయాల కచ్చితంగా ప్రతి గ్రామం నుండి వరంగల్ కేంద్రానికి తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శిబొజ్జ సైదులు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కొండగడుపుల శ్రీనివాస్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్వాయి పరశురాములు మాదిగ ,ఎమ్మార్పీఎస్ నూతనకల్ మండలం కమిటీ నాయకులు గంగాధర్ లక్ష్మి కాంత్ మాదిగ, మల్లెపాక శే%శీ%బయ్య, మహేష్ , ఉమ్మడి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవుని గుట్ట తండాలో కన్నులపండువగా వేంకటేశ్వరస్వామి కళ్యాణం



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జూన్ 17 : గోవింద నామస్మరణతో దేవుని గుట్ట తండా మార్మోగింది. మండల పరిధిలోని దేవుని గుట్ట తండా గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి మహా క్షేత్రంలో కొలువై ఉన్న శ్రీ శ్రీదేవి..భూదేవి సతీ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి విశేష కళ్యాణం సోమవారం కన్నుల పండువగా జరిగింది. మహాక్షేత్రం షష్టమ వార్షికోత్సవాల్లో భాగంగా ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం కూడా దేవదేవుని విశేష కల్యాణాన్ని గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు నిర్వహించిన కళ్యాణోత్సవంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు ఈ మేరకు వెంపటి గ్రామానికి చెందిన ఆర్యవైశ్యులు పీటల మీద కూర్చొని శ్రీనివాసుని కల్యాణాన్ని జరిపించారు. వేద పండితులు మంత్రోచ్చారణతో పాటు కళ్యాణం విశిష్టతను, దాని వల్ల కలిగే మంచిని అర్థాలతో సహా వివరించారు. శ్రీ వేంకటేశ్వరుని కళ్యాణం నిర్వహణకు మహాక్షేత్రాన్ని రకరకాల పుష్పాలతో అలంకరించారు. శ్రీ వేంకటేశ్వరుని కళ్యాణానికి ముందు దేవతామూర్తులకు వేదపండితులు చక్రస్నానం జరిపించారు. ఉదయం నిత్య అర్చన, తోమాల సేవ అనంతరం ఉత్సవ మూర్తులను స్నపన మండపం వద్దకు తోడ్కొని వచ్చి పాలు, పెరుగు, తేనే, సుగంధ ద్రవ్యాలతో, అభిషేకం, చూర్ణ, గంధోత్సవం నిర్వహించి ఆ తర్వాత ఆలయ ప్రాంగణంలో ఉన్న కోనేటిలో చక్రస్నానం జరిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ... నాకు అఖండ విజయాన్ని అందించిన ఈ నియోజకవర్గ ప్రజలను, దేవుని గుట్ట తండా ప్రజానీకాన్ని ఆ దేవుడు చల్లగా చూడాలని ప్రార్థించినట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామం నుండి ఈ గుట్ట పైకి భక్తుల రవాణా సౌకర్యార్థం రోడ్డును, విద్యుత్ సౌకర్యాన్ని మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని కోనేరును పరిశీలించిన ఎమ్మెల్యే ఇక్కడి విశిష్టతను ఎండోమెంట్ అధికారులకు వివరించి తగిన సౌకర్యాలు కల్పించడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ వేడుకల్లో గ్రామ అధ్యక్షులు గుగులోతు కాలు, గుగులోతు భాస్కర్, జిల్లా నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, దాయం ఝాన్సీ రాజిరెడ్డి,సుంకరి జనార్ధన్, మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, ఎస్సీ సెల్ అధ్యక్షులు తప్పట్ల శంకర్, వివిధ గ్రామాల నాయకులు, దేవుని గుట్ట తండా గ్రామస్తులు, మండల నాయకులు, ఆలయ అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిరంగిపురంలో ఈద్గా వద్ద ముస్లిం సోదరుల ప్రార్థనలు



నమస్తే హైదరాబాద్ : త్యాగానికి ప్రతీకైన పవిత్ర బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం ఫిరంగిపురంలో ముస్లిం పెద్దలు, సోదరులు, చిన్నారులు ఈద్గా వద్ద భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లింలు చిన్నారులతో కలిసివచ్చి ఈద్గా వద్ద నమాజ్ నిర్వహించి ప్రార్థనలు చేపట్టారు. ముస్లిం సోదరులు ఆప్యాయంగా ప్రతి ఒక్కరు పలకరించుకుంటూ బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## సచివాలయంలో డిప్యూటీ సీఎం పవన్‌కు ఛాంబర్ రెడీ




నమస్తే హైదరాబాద్ : సచివాలయంలో పవన్ కళ్యాణ్ కి రెండో బ్లాక్ మొదటి అంతస్తులో 212 రూమ్ కేటాయింపు.

అదే అంతస్తులో జనసేనకు చెందిన మంత్రులకు ఛాంబర్లు

పక్కపక్కనే పవన్, నాదెండ్ల, కందుల దుర్గేష్ ఛాంబర్లు

ఎల్లుండి బాధ్యతలు స్వీకరించనున్న పవన్‌కల్యాణ్

## ఘనంగా జన్మదినంవేడుకలు

నమస్తే హైదరాబాద్ : ముదినేపల్లి.ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ చిలకలపల్లి నాగరాజు ఆధ్వర్యములో ఘనంగా జన్మదినంవేడుకలు :::ముదినేపల్లి లో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుడైన బీ.బీ.వీ. నరసింహారావు జన్మదిన వేడుకలు ముదినేపల్లి ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ చిలకలపల్లి నాగరాజు అధ్యక్షతన తోటి మీడియా మిత్రులందరూ కలిసి బి.బి.వి.నరసింహారావు కీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేకు కటింగ్ చెయించి అభిమానాన్ని వ్యక్తపరిచారు ఈ కార్యక్రమం లో ముదినేపల్లి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు పాల్గొని బీ.బి.వి.నరసింహారావుకి శుభాకాంక్షలు తేలియజేశారు.అందరి సహకారంతో ఇంత ఘనముగ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియ చేసిన మీడియా మిత్రులందరికి నాహృదయ పూర్వక ధన్యవాదాలు తెలియచేస్తూ మన మీడియా మిత్రులందరూ చెసిన ఈ నా జన్మదిన వేడుకలు నాజీవితములో మరచిపోలేని మధురమైనదని బి.బి.వి.నరసింహారావు తెలియచేసారు





## దివ్యాంగుల దైవం చంద్రబాబు



నమస్తే హైదరాబాద్ : తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి షేక్ అబ్దుల్ అజీమ్. సార్వత్రిక ఎన్నికల హామీ మేరకు దివ్యాంగుల పెన్షన్లను పెంచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దివ్యాంగుల పాలిట దైవమని తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి షేక్ అబ్దుల్ అజీమ్ కొనియాడారు.ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రోజే వృద్ధులకు రూ.3000 నుంచి రూ.4000,దివ్యాంగులకు రూ.3000 నుంచి రూ.6000, వంద శాతం వైకల్యం ఉన్న దివ్యాంగులకు రూ.5000 నుంచి రూ.15000లు పెంచుతు సంతకం చేయడం చారిత్రక అంశం అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సోమవారం టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం లో సాంఘిక సంక్షేమ శాఖ,దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి గారి కి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దివ్యాంగుల తరుపున శాలువా,పూలమాలవేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ.దివ్యాంగుల సంక్షేమం,అభివృద్ధి కొరకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు.

## ధ్యానం వ్యాధి నిరోధక శక్తి పెంపుదలకు దోహదం



నమస్తే హైదరాబాద్ : కందుకూరు,శ్వాస మీద ధ్యాస పెట్టి ధ్యానం చేస్తే శరీరంలోని కణాలకు కూడా శక్తి వస్తుందని పిరమిడ్ మాస్టర్ టి.ఎస్.ఆర్ మూర్తి విద్యార్థులకు ఉద్బోధించారు. ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలోని రామయ్య ఓపెన్ ఆడిటోరియంలో గర్ల్స్ హాస్టల్ విద్యార్థులతో ధ్యానం చేయించారు. ధ్యానం వలన జ్ఞాపకశక్తి మెరుగుపడటంతో పాటు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. మెదడు బలోపేతం అవుతుందన్నారు. ఇవ్వడం ద్వారానే మనం సంపన్నులు అవుతామని బ్రహ్మర్షి సుభాష్ పత్రీజీ నిత్య%శీ% బోధిస్తుంటారని, అయితే తన వద్ద నిధులు లేవని రోజులో 24 గంటలు సమయం నిధిగా ఉన్నదని దానిని ప్రజలకు బోధనల ద్వారా అందిస్తూ సంపన్నుడిగా భావిస్తున్నానని పత్రీజీ తృప్తి పడడం ఆయన గొప్పతనానికి తార్కానంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఖాళీ సమయాల్లో విద్యార్థులు ఎక్కడైనా ధ్యానం చేసుకుని శక్తిని పొందాలని వారు కోరారు. కాలేజీ చైర్మన్ కే.ధనలక్ష్మి, వార్డెన్ నరసమ్మలు విద్యార్థినులను సమన్వయం చేశారని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య తెలిపారు.ఆదిశంకరాచార్యులు ఉద్బోధం:-గంగలో మునిగిన,సముద్రంలో స్నానం చేసినా దానాలు చేసినా ముక్తి రాదు. ధ్యానం వల్లనే ఆత్మ జ్ఞానం కలుగుతుందన్న ఆదిశంకరాచార్యులు ఉద్బోధను పిరమిడ్ మాస్టర్ విద్యార్థులకు వివరించారు. వేమన శతకం నుండి పలు పద్యాలతో ధ్యానం ప్రాధాన్యతను వివరించారు.

## దేవుళ్ళ, ప్రజలా ఆశీస్సులతో గెలిచాను భాష్యం




నమస్తే హైదరాబాద్ : పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం అమరావతి మండలంలో తెలుగుదేశం పార్టీ పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ పూజలు నిర్వహించారు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత గత కొన్ని రోజులుగా నియోజకవర్గం లోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తు, మొక్కులు తీర్చుకుంటున్నారు దానిలోని భాగంగా సోమవారం అమరావతి మండలంలోని మోతడక గ్రామంలో ఆంజనేయస్వామి, సాయిబాబా, శివాలయం దేవాలయాలను దర్శించుకుని తన బంధువులతో అంతరంగిక సిబ్బందితో ఆధ్యాత్మిక, ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో వంశీ, శివ, పిఏ నరేష్, తెదేపా జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు స్థానిక ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు

# సినిమా



## కల్కి సినిమాలో ఆ ఇద్దరు టాలీవుడ్ హీరోలు..



కల్కి 2898 %ూణ% జూన్ 27న విడుదల కానుంది. విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో ఈ సినిమా పై హైప్ రోజు రోజుకు పెరిగిపోతుంది. ఇటీవలే కల్కి ట్రైలర్ వచ్చింది. ఈ ట్రైలర్ సినిమా పై అంచనాలను ఆకాశానికి చేర్చింది. ఇక ఈ సినిమా నుంచి కొత్త కొత్త అప్డేట్స్ వస్తూనే ఉన్నాయి. రీసెంట్ గా కల్కి నుంచి భైరవ థీమ్ పేరుతో ఓ సాంగ్ ను రిలీజ్ చేశారు. ఇదిలా ఉంటే ట్రైలర్ తర్వాత సినిమా కథను ఎలాగైనా డీకోడ్ చేయాలని చాలా మంది ట్రై చేస్తున్నారు. అయితే ఈ సినిమాలో చాలామంది నటిస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. టాలీవుడ్ హీరోలు కొంతమంది ఈ సినిమాలో గెస్ట్ రోల్స్ లో కనిపిస్తారని టాక్ వినిపిస్తుంది. ఇప్పటికే ఈ సినిమాలో దుల్కర్ సల్మాన్, విజయ దేవరకొండ నటిస్తున్నారని అంటున్నారు. తాజాగా మరో హీరో పేరు కూడా వినిపిస్తుంది.కల్కి ట్రైలర్ తర్వాత రకరకాల ప్రశ్నలు మొదలయ్యాయి. దీపికా పదుకొనే కడుపులో పెరుగుతున్న బిడ్డ తరువాత కల్కి అవుతాడని అంటున్నారు. 'మహాభారతం' ప్రకారం పాత్రలను మార్చినట్లు ట్రైలర్‌ను బట్టి స్పష్టమవుతోంది. సినిమా కథ కూడా మహాభారతానికి సంబంధించినదే. కమల్ హాసన్ పాత్ర కంస స్ఫూర్తితో ఉంటుందని వార్తలు కూడా వచ్చాయి. అలాగే దీపిక కడుపులో పెరిగే చిన్నారి పాత్ర కృష్ణుడి స్ఫూర్తితో ఉండొచ్చని అంటున్నారు. ఎందుకంటే మహాభారతంలో పుట్టకముందే కృష్ణుడిని చంపాలనుకున్నాడు కంసుడు. ఇక్కడ కూడా అలాంటిదే జరుగుతుంది. అలాగే ప్రభాస్ మహావిష్ణువు పాత్రలో నటించవచ్చని కూడా కొందరు అంటున్నారు. అయితే ఇదంతా ఊహాగానాలు మాత్రమే. అసలు విషయాలు ఈ నెల 27న తెలుస్తాయి. ఈ సినిమా కోసం ఇద్దరి పేర్లు గట్టిగా వినిపిస్తున్నాయి. ఒకటి విజయ్ దేవరకొండది కాగా మరొకటి నటుడు నానిది. కృష్ణుడి పాత్రలో విజయ్ దేవరకొండ నటించే అవకాశం కూడా ఉందని అంటున్నారు. ఎందుకంటే ప్రభాస్ కల్కి పాత్రలో కనిపించనున్నారు. అలాగే దీపికా కడుపులో పెరుగుతున్న బిడ్డ కృష్ణుడు, ఆ పాత్రను విజయ్ దేవరకొండ పోషించనున్నారని టాక్. ఈ సినిమాలో అర్జునుడి పాత్ర కూడా ఉండబోతుంది. ఈ పాత్ర నేచురల్ స్టార్ నాని నటించనున్నారు. ఈ సినిమాలో విజయ్ క్యారెక్టర్ కచ్చితంగా ఉంటుందని చెప్తున్నారు. నాని విషయంలో మాత్రం సస్పెన్స్ నెలకొంది. చూడాలి మరి ఈ సినిమా విషయంలో ఏం జరుగుతుందో చూడాలి.

## "మెదడును తినే అమీబా" ఐదేళ్ల బాలికను మింగేసింది..



కేరళలో ఓ విచిత్రమైన ఘటన వెలుగులోకి వచ్చింది. వాస్తవానికి మే 1వ తేదీన 5 ఏళ్ల బాలిక చెరువులో స్నానానికి వెళ్లింది. మే 10న బాలికకు జ్వరం, తలనొప్పి, వాంతులు వంటి లక్షణాలు కనిపించాయి. బాలిక పరిస్థితి విషమించడంతో ఆమెను వెంటిలేటర్‌పై ఉంచారు. కానీ, ఎలాంటి మెడిసిన్ ఆమె వ్యాధిపై ప్రభావం చూపలేదు. చివరకు ఆ చిన్నారి మృత్యువాతపడింది. దీనిపై పూర్తి పరిశీలిన జరిపిన వైద్యులు షాకింగ్ విషయాలను వెల్లడించారు. చనిపోయిన చిన్నారి చెరువులో స్నానం చేసినప్పుడు అందులో స్వేచ్ఛగా జీవించే అమీబా ఆమె ముక్కు ద్వారా మెదడులోకి ప్రవేశించింది. దాని కారణంగానే బాలిక మృతి చెందినట్టుగా వైద్యులు నిర్ధారించారు. పూర్తి వివరాల్లోకి వెళితే..అందిన సమాచారం ప్రకారం, కేరళలోని మలప్పురం జిల్లాలో అమీబిక్ మెనింగోఎన్సెఫాలిటిస్ అనే వింత వ్యాధి కనుగొనబడింది. నిజానికి, ఇది మెదడులోని ఇన్ఫెక్షన్‌కి సంబంధించిన తీవ్రమైన వ్యాధి. ఈ బ్రెయిన్ ఇన్ఫెక్షన్ కారణంగా 5 ఏళ్ల బాలిక మృతి చెందింది. మురికి నీటి వల్ల ఈ ఇన్ఫెక్షన్ వస్తుంది. మెబిక్ మెనింగోఎన్సెఫాలిటిస్‌తో బాధపడుతున్న ఐదేళ్ల బాలిక మరణించింది. మురికి నీటిలో కనిపించే స్వేచ్ఛా అమీబా వల్ల ఈ వ్యాధి వస్తుంది. మూన్నియూర్ పంచాయతీకి చెందిన బాలిక కోజికోడ్ మెడికల్ కాలేజీలోని మాతా శిశు ఆరోగ్య సంస్థలో సోమవారం రాత్రి మృతి చెందిందని అక్కడి వైద్యులు తెలిపారు. అక్కడ వారం రోజులకు పైగా చికిత్స పొందుతూ చిన్నారి మృతిచెందింది.వైద్యుల ప్రకారం, నీటిలో కనిపించే స్వేచ్ఛా అమీబా మురికి నీటిలో ఉన్నప్పుడు దాంతో మనిషికి ఈ ఇన్ఫెక్షన్ వస్తుంది. ఇది ముక్కు ద్వారా మానవ శరీరంలోకి ప్రవేశిస్తుంది. వివరాల ప్రకారం.. మే 1న బాలిక గ్రామ సమీపంలోని చెరువులో స్నానానికి వెళ్లింది. ఆ తర్వాత జ్వరం, తలనొప్పి, వాంతులు వంటి లక్షణాలు కనిపించడం ప్రారంభించాయి. అదే చెరువులో బాలికతో పాటు స్నానం చేసిన ఇతర చిన్నారులపై కూడా నిఘా ఉంచారు. అయితే, వారిలో ఎలాంటి ఇన్‌ఫెక్షన్ లేని కారణంగా వారిని డిశ్చార్జ్ చేశారు. ఈ వ్యాధి మొదట 2023, 2017లో రాష్ట్రంలోని తీర ప్రాంతమైన అలప్పుజా జిల్లాలో నమోదైంది. ఈ వ్యాధి ప్రధాన లక్షణాలు జ్వరం, తలనొప్పి, వాంతులు, మూర్చగా చెప్పారు.దీనిని నేగ్లేరి ఫౌలేరి అని ఎందుకు పిలుస్తారో తెలుసుకుందాం?వాస్తవానికి, వ్యావహారిక భాషలో నేగ్లేరియా ఫౌలెరీని బ్రెయిన్ ఈటింగ్ అమీబా అంటారు. ఈ కేసుకు ముందు కూడా భారతదేశం, ప్రపంచంలోని అనేక దేశాలలో ఈ అమీబా కారణంగా చాలా మంది మరణించారు. ఇందులో 97 శాతం ఆ వ్యక్తి మనుగడ సాగించే అవకాశం లేదు. ఇది నయం చేయలేని వ్యాధిగా చెబుతున్నారు. ఈ వ్యాధిలో మెదడు కణాలు దెబ్బతినడం ప్రారంభిస్తాయి. నేగ్లేరియా ఫౌలెరీ అమీబాలో ఒక ప్రత్యేక రకం. దీనిని స్వేచ్ఛా జీవి అని కూడా అంటారు. ఇది ప్రపంచవ్యాప్తంగా కూడా పెరుగుతుంది. సాధారణంగా సరస్సులు, నదులు, చెరువులు, నీరు, వేడి నీరు ఎక్కడైనా పెరుగుతాయి.


## మీ మంచాన్ని మించిన మురికి ప్రదేశం మరొకటి లేదు..!



సౌకర్యవంతమైన నిద్ర కోసం చాలా మంది తల కింద దిండును తప్పనిసరిగా వాడుతుంటారు. కొందరు ఎత్తైన దిండు వాడితే, మరి కొందరు తేలికపాటి దిండుతో నిద్రపోతారు. అయితే, క్రమం తప్పకుండా ఉపయోగించే ఈ దిండు విషయంలో కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలి. లేదంటే అది కూడా ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. సరైన సమయంలో మీ పిల్లో కవర్ మార్చకపోతే బాక్టీరియా, వైరస్‌లు అక్కడ ఆవాసం ఏర్పాటు చేసుకుంటాయి. ఇది అనేక చర్మ సంబంధిత సమస్యలను కలిగిస్తుంది. కాబట్టి నిర్దిష్ట సమయం తరువాత దిండు కవర్ మార్చాలి.పిల్లో కవర్ అనేది వ్యాధులకు నిలయం అని ఆరోగ్య నిపుణుల అభిప్రాయం. దిండు కవర్ విషయంలో జాగ్రత్తలు పాటించకపోతే, చర్మం చాలా నష్టపోవాల్సి వస్తుంది. చర్మ సంబంధిత వ్యాధులు వ్యాప్తి చెందుతాయి. కొన్నిసార్లు చికిత్స చేయించుకున్నా ప్రయోజనం ఉండదు. ఎలాంటి మందులు పనిచేయని పరిస్థితికి దారితీస్తుంది.వాస్తవానికి, ప్రతిరోజూ దుమ్ము, దూళి కణాలు, నూనె, డెడ్ స్కిన్, హానికరమైన బ్యాక్టీరియా, ఇంట్లో ఉండే పెంపుడు జంతువుల వెంట్రుకలు వంటివి దిండు కవర్‌లో చిక్కుకుపోతుంటాయి.. దీని కారణంగా ముఖంపై మొటిమలు, మచ్చలు కనిపించడం ప్రారంభిస్తాయి. అందువల్ల పిల్లోకవర్లను ఎప్పటికప్పుడు మారుస్తూ ఉండాలి. లేదంటే ముఖ చర్మం పూర్తిగా పాడైపోయే ప్రమాదం ఉంటుంది. ఇది మాత్రమే కాదు, ప్రతి ఆరు నెలలకు ఒకసారి దిండును కూడా శుభ్రం చేయాలి లేదా డ్రై క్లీన్ చేయాలి. లేదా మార్చాలి.మీరు ప్రతి వారం మీ దిండు కవర్‌ను మార్చకపోతే, అది అలెర్జీలకు కారణం కావచ్చు. కొన్నిసార్లు ఇది సంక్రమణకు కారణం కావచ్చు. ప్రతిరోజు మీరు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన తర్వాత మంచంపైనే వాలిపోతుంటారు. అటువంటి పరిస్థితిలో అది కూడా అపరిశుభ్రంగా మారుతుంది. మీరు మీ బెడ్‌షీట్, దిండు కవర్‌ను ఎప్పటికప్పుడు మార్చకపోతే అది అసౌకర్యం కలిగిస్తుంది. ఎప్పటిప్పుడు దిండు కవర్లను మార్చడం, వాష్ చేయడం వల్ల మీ దిండు జీవితకాలం కూడా పెరుగుతుంది. అంతే కాకుండా బెడ్‌షీట్, పిల్లో కవర్‌ని ఎప్పటికప్పుడు మార్చుకోవడం వల్ల పాజిటివిటీ రావడంతో పాటు గది అందం పెరుగుతుంది. బట్టలు, బెడ్?షీట్?లు రెగ్యులర్?గా, సరిగ్గా ఉతకడం ద్వారా బ్యాక్టీరియా, సూక్ష్మజీవులను నివారించవచ్చు. రోజూ బెట్?షీట్?లను ఉతకలేం కాబట్టి కనీసం వాటిని ప్రతి ఉదయం గాలికి ఆరబెట్టాలి.ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, దిండు కవర్ సిల్క్‌తో చేస్తే బ్యాక్టీరియా తక్కువగా ఉంటుంది. దీని వల్ల ముఖంపై మొటిమలు కూడా రావు. కాటన్ కంటే సిల్క్ పిల్లోకవర్లు చర్మ ఆరోగ్యానికి మంచివని అధ్యయనంలో తేలింది. ఇది సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

## 3 జట్లతో టీమిండియా సూపర్ 8 పోరు.









టీ20 ప్రపంచకప్ 2024లో టీమ్ ఇండియా సూపర్-8 మ్యాచ్‌ల లైనప్ సిద్ధంగా ఉంది. అంటే ఐసీసీ టోర్నీలో ఈ దశలో ఎప్పుడు, ఏ జట్టుతో తలపడుతుందనే షెడ్యూల్ వెల్లడైంది. సూపర్-8లో టీమ్ ఇండియా తలపడబోతున్న జట్లు పొట్టి ఫార్మాట్ క్రికెట్‌లో సంచలనాలకు మారుపేరుగా మారాయి. అంటే, భారత జట్టుకు గ్రూప్ స్టేజ్ కంటే సూపర్-8 సవాల్ ఉత్కంఠగా ఉండబోతోందన్నమాట.టీ20 ప్రపంచకప్ 2024లో సూపర్-8 దశలో టీం ఇండియా తన తొలి మ్యాచ్‌ను జూన్ 20న ఆడాల్సి ఉంది. ఈ మ్యాచ్ ఆఫ్ఘనిస్థాన్‌తో జరగనుంది. ఆ తర్వాత జూన్ 22న సూపర్-8లో టీమిండియా రెండో మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ బంగ్లాదేశ్‌తో జరగనుంది. జూన్ 24న ఆస్ట్రేలియాతో భారత జట్టు మూడో, చివరి సూపర్-8 మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఇప్పుడు, ఈ ముగ్గురు ప్రత్యర్థులు టీమ్ ఇండియాకు ఎంత పెద్ద సమస్యగా మారతారు, గత మ్యాచ్‌ల రికార్డులను బట్టి అంచనా వేయవచ్చు.

ఆఫ్ఘనిస్థాన్‌పై భారత్ రికార్డ్..

సూపర్-8 మ్యాచ్‌లో భారత్, ఆఫ్ఘనిస్థాన్ జట్లు 9వ సారి టీ20 క్రికెట్‌లో తలపడనున్నాయి. ఇంతకు ముందు ఆడిన 8 మ్యాచ్‌ల్లో భారత్ 6 గెలిచింది. 1 మ్యాచ్ టై కాగా, 1 మ్యాచ్ అసంపూర్తిగా ఉంది. అంటే, అఫ్గానిస్థాన్ జట్టు ఇప్పటి వరకు భారత్‌తో ఏ టీ20 మ్యాచ్‌లోనూ విజయం సాధించలేకపోయింది. టీ20 ప్రపంచకప్ 2024లో సూపర్-8 తొలి మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్థాన్‌పై భారత్ పైచేయి సాధిస్తుందనడానికి ఇది సూచన.

బంగ్లాదేశ్‌పై టీమిండియా రికార్డ్..

బంగ్లాదేశ్‌తో భారత్ రెండో మ్యాచ్ ఆడనుంది. టీ20 క్రికెట్‌లో ఇరు జట్లు తలపడడం ఇది 14వ సారి. ఇంతకు ముందు ఆడిన 13 మ్యాచ్‌ల్లో భారత్ 12 సార్లు గెలిచింది. కాగా బంగ్లాదేశ్ పేరిట 1 మ్యాచ్ ఉంది. అంటే, రెండో మ్యాచ్‌లోనూ బంగ్లాదేశ్‌పై 12-1 తేడాతో భారత్ పైచేయి సాధించింది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9347445050,RNI APTEL/2012/45237..